క్లుప్తంగా

సేవాగుణం అలవర్చుకోవాలి



రాజాపూర్: ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం రాయపల్లిమాజీ సర్పంచ్ సరోజమ్మ కుమారుడు దివంగత రమేష్‌గౌడ్ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్టీల్‌ప్లేట్స్‌ను పంపిణీ చేశారు. ఏఎంసీ డైరెక్టర్ కిష్టారం మల్లేష్‌గౌడ్, సర్పంచ్ గంగాధర్‌గౌడ్, ఎంపీటీసీ శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఉచిత వైద్యపరీక్షలు

పాలమూరు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో పాత కలెక్టరేట్ స్థలంలో నిర్మిస్తున్న సూపర్‌స్పెషాలిటీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పలు విభాగాల్లో పని చేస్తున్న టెక్నీషియన్స్, కార్మికులు దాదాపు 200మందికి సీబీపీ, సీఆర్‌పీ, మలేరియా, డెంగీ తదితర పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్నవారికి మందులు అందించారు. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు రెహమాన్, గోపికృష్ణ, దినేష్, చరణ్, సాయి దత్త తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

నవాబుపేట: ప్రభుత్వం అందించిన స్పోర్ట్స్ కిట్లను ఆయా గ్రామాల యువజన సంఘాలకు అందించినట్లు ఎంపీపీ అనంతయ్య శనివారం తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కిట్లు అందించామన్నారు. కాగా మండలంలో క్రీడా ప్రాంగణాలు పూర్తి చేసిన గ్రామాలకు మొదటి విడతలో అందించామని, ఇంకా ప్రాంగణాలు పూర్తికాని గ్రామాలకు మరో విడతలో ఇస్తామన్నారు. ఎంపీడీఓ శ్రీలత, ఎంపీహెచ్ఓ బద్రునాయక్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలిన నాయకులు

మిడ్జిల్: ఎస్సీ వర్గీకరణ కోసం శనివారం అలంపూర్ నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రారంభించిన మహాపాదయాత్రకు మండలం నుంచి నాయకులు అధికసంఖ్యలో తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు సురేష్, గణేష్, ఆనంద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జార్ క్రికెట్ టోర్నీ పోస్టర్ విడుదల

నవాబుపేట: జడ్చర్లలో ఈ నెల 9న జార్ క్రికెట్ టోర్నీ పోస్టర్‌ను కాంగ్రెస్ నాయకులు శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల క్రీడాకారులకు ప్రోత్సహించడం కోసం టోర్నీ నిర్వహిస్తున్నట్లు వివరించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి ఆధ్వర్యంలో విజేతలకు బహుమతుల అందజేత ఉంటుందన్నారు. మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య, మల్లేష్‌యాదవ్, ఆంజనేయులు, కుమార్, నవాజ్‌రెడ్డి, రాజశేఖర్, వెంకటయ్య, రాజు తదితరులు ఉన్నారు.

నోటు పుస్తకాల అందజేత




చిన్నచింతకుంట: ఉంద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు యోనా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం శనివారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. సర్పంచ్ కవిత, ఎంపీటీసీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

అడ్డాకుల: పొన్నకల్‌కి చెందిన మణెమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా బాధిత కుటుంబాన్ని శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి పరామర్శించారు. మణెమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, నాయకుడు హేమవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

టైరు పగిలి పత్తిలారీ బోల్తా...



దేవరకద్ర: మండలంలోని చౌదర్‌పల్లి స్టేజీ సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న వంతెన వద్ద శనివారం పత్తిలారీ టైరు పగలడంతో బోల్తా పడింది. ఘటనలో లారీ రోడ్డుకు అడ్డంగా పడగా డ్రైవర్, క్లీనర్లు సురక్షితంగా బయట పడ్డారు. కాగా బోల్తాపడ్డ లారీని పోలీసులు పక్కకు తొలగించి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చేశారు.

సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ ఫలాలు



భూత్పూర్‌లో గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ అందజేస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్ తదితరులు

భూత్పూర్: బీఆర్‌ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్‌తో తెలంగాణలోని నిరుపేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, అన్ని వర్గాల వారికి ఫలాలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 308 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్స్‌ను జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డిలతో కలిసి అందజేశారు. మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాలల్లో రెండు పడకగదుల పనులు పూర్తిదశలో ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం రూ.3 లక్షలు గృహలక్ష్మి పథకంలో భాగంగా స్వంత స్థలం ఉన్న వారు ఇళ్లు నిర్మించుకొనేందుకు అందిస్తోందని వివరించారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ, వైస్‌ఎంపీపీ నరేష్ గౌడ్, రైతు బంధు మండల అధ్యక్షుడు నర్సింహులు గౌడ్, విండో చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి, నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి అండగా నిలవాలి



నందిగామలో ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రాజాపూర్: బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి అండగా నిలవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయపల్లి, ముదిరెడ్డిపల్లి, నందిగామ, మల్లేపల్లి, ఈద్గాన్‌పల్లి తదితర చోట్ల సీసీరోడ్లు ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. మల్లేపల్లి నుంచి సోమ్లాతండాకు మంజూరైన బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నందిగామలో ప్రాథమిక పాఠశాల భవనాన్ని, ఈద్గాన్‌పల్లిలో పల్లెదవాఖాన ప్రారంభించారు.

మాకెందుకు ఇళ్లు ఇవ్వరు...

ఈ క్రమంలో గృహలక్ష్మి పథకంలో తమకెందుకు ఇళ్లు మంజూరు చేయడం లేదని ముదిరెడ్డిపల్లి, నందిగామ గ్రామాల్లో మహిళలు ఎమ్మెల్యే ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఎమ్మెల్యే స్పందిస్తూ అర్హులందరికీ పథకాన్ని అందిస్తామని, ఎవరూ నిరాశ చెందకూడదన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ సుశీల, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొప్పెరిబచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీదేవి, నాయకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

జడ్చర్ల టౌన్: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయ సమావేశ మందిరంలో శనివారం రాత్రి నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల పుస్తకాలను ఆవిష్కరించారు. జిల్లా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు పాలాది రామ్మోహన్, మండల అధ్యక్షుడు మేడిశెట్టి రామకృష్ణ, నాయకులు కొత్రమధు, దాచేపల్లి చంద్రయ్య, అమరవాది ప్రభు, ప్రవీణ్ పాల్గొన్నారు.

మిడ్జిల్: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు శనివారం కొత్తపల్లి శివారులో బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలో కుర్మయాదవ సంఘం భవనం ప్రారంభించారు. కుట్టుమిషన్లు పంపిణీ, ముదిరాజ్, పద్మశాలీ కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖా, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రాధిక, నాయకులు ఉన్నారు.

సమాచార హక్కుచట్టంపై అవగాహన అవసరం



సదస్సులో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి లక్ష్మి తదితరులు

జడ్చర్ల టౌన్: విద్యార్థులు సమాచార హక్కుచట్టంపై అవగాహన కలిగి ఉండాలని, తద్వారా అవసరమైన సమాచారాన్ని ఎలా పొందాలో తెలుసుకోగలుగుతారని జడ్చర్ల జూనియర్ సివిల్ జడ్జి లక్ష్మి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. బార్‌కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు అనంతరెడ్డి, న్యాయవాది తిరుపతయ్య, ప్రిన్సిపల్ డా. అప్పియాచిన్నమ్మ, సంస్థ సభ్యులు అనిల్‌కుమార్, ప్రసాద్, ఆదికేశవ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రేమ్‌చంద్ వర్ధంతి

జడ్చర్ల టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో శనివారం నవలాచక్రవర్తి ప్రేమ్‌చంద్ వర్ధంతి నిర్వహించారు. ప్రిన్సిపాల్ అప్పియా చిన్నమ్మ ప్రేమ్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హిందీ విభాగం అధిపతి నరసింహారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో విద్యార్థులకు స్వాగతం



జడ్చర్ల టౌన్: బీఆర్‌ఆర్ డిగ్రీకళాశాలలో శనివారం బీజెడ్‌సీ ప్రథమ విద్యార్థులకు స్వాగత కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. అప్పియాచిన్నమ్మ అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఇందులో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వృక్షశాస్త్ర అధ్యాపకుడు శ్రీనివాసులు, సదాశివయ్య, ఆంగ్లశాస్త్ర విభాగాధిపతి రమాదేవి, అధ్యాపకులు మంజుల, విజయ్‌కుమార్, నాగరాజు, రజని, విక్రమ్‌కుమార్, లత, మాధవి పాల్గొన్నారు.

జోరుగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



వ్యవసాయ మార్కెట్ యార్డులోని డైనింగ్ హాల్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలోని వివిధ వార్డుల్లో వరుసగా ఏడోరోజు శనివారం పలు అభివృద్ధి పనులకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. తిరుమల హిల్స్‌లో రెడ్డి సంఘం కన్వెన్షన్ హాల్ పనులకు ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల కోసం డైనింగ్ హాల్, వాటర్ ట్యాంకును, ఉచిత భోజన పథకాన్ని, కొత్తగంజిలోని బ్రిడ్జి సమీపంలో వివేకానంద గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఎనుగొండలో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్, బోయపల్లి రోడ్డులోని తువ్వగుట్ట వద్ద జంగమ సమాజ భవనం, వేద పాఠశాల, విద్యార్థి వసతి గృహం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, డీసీసీబీ ఇన్‌చార్జ్ చైర్మన్ కె.వెంకటయ్య, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ తాటి గణేష్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, వైస్‌చైర్మన్ గిరిధర్‌రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ తట్టుకోలేక ఫొటోల మార్ఫింగ్



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

స్టేషన్ మహబూబ్‌నగర్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేకనే సామాజిక మాధ్యమాల్లో ఆయన ఫొటోల మార్ఫింగ్‌కు పాల్పడుతోందని.. ఇది హేయమైన చర్య అని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్‌కుమార్, అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయకులు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, సాయిబాబా, మహ్మద్ అవేజ్, రాములుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్: రాహుల్‌గాంధీ ఫొటోల మార్ఫింగ్ హేయమైన చర్య అని డీసీసీ అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. శనివారం పట్టణంలో ర్యాలీ, విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద నిరసన, ఆశావర్కర్లకు మద్దతు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా రైతులకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం కేవలం 8 గంటలే విద్యుత్తు సరఫరా చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కరెంట్ ఎప్పుడు వస్తుందో, పోతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా చౌరస్తాలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద 24 గంటల కరెంట్‌ను సరఫరా చేయాలని సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవీన్ గౌడ్, ఎంపీటీసీ ఊషన్న తదితరులు నాయకులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధికి కృషి



అడ్డాకుల: తెలంగాణలో పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. బలీదుపల్లి, కన్మనూర్ గ్రామాల్లో నూతన పంచాయతీ భవన నిర్మాణాలకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. పనులను నాణ్యవంతంగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, పార్టీ అధ్యక్షుడు వేణుయాదవ్, సర్పంచులు పద్మమ్మ, సుమతమ్మ, ఎంపీటీసీలు గణేష్, రంగన్నగౌడ్, విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలేదీక్షలు

కోయిల్‌కొండ: గార్లపహాడ్‌లో మండలం ఏర్పాటు చేయాలని సాధనసమితి ఆధ్వర్యంలో శనివారం 259వ రోజు రిలేదీక్షలు కొనసాగించారు. కోకన్వీనర్ వెంకట్రామిరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన ఆశావర్కర్ల సమ్మె

భూత్పూర్: మండలంలో ఆశావర్కర్ల సమ్మె కొనసాగుతోంది. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి శనివారం భూత్పూర్‌లో సమ్మెకు మద్దతు తెలిపారు. న్యాయపరమైన సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్, ఆశాలు యాదమ్మ, కవిత, అనురాధ, మంగమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: గ్రామీణస్థాయిలో ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో సమ్మెకు మద్దతు ప్రకటించారు. మండల కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిన ప్రభుత్వం



మాట్లాడుతున్న అవేజ్ అహ్మద్

స్టేషన్ మహబూబ్‌నగర్: రాష్ట్రంలో విద్యావ్యవస్థను బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అవేజ్ అహ్మద్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలో విద్యార్థులతో బీఆర్‌ఎస్ ర్యాలీ నిర్వహించడం సమంజసం కాదని, విద్యార్థులతో రాజకీయాలు చేయడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, పాలమూరు యూనివర్సిటీలో రెగ్యూలర్ అధ్యాపకులు లేరని ఇలాంటి సమస్యలను పరిష్కరించకుండా స్వార్థ రాజకీయం కోసం విద్యార్థులను రోడ్లపైకి తీసుకురావడం తగదన్నారు. విద్యార్థులను రోడ్లపైకి తీసుకురావడానికి ఎవరు అనుమతించారని అధికారులను ప్రశ్నించారు. అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీరాం, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.సల్మాన్, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ అమలు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జడ్చర్ల టౌన్: ఎస్సీ, ఎస్టీలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని కార్యాలయంలో డీఈ కృష్ణమూర్తికి వినతిపత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షుడు కావలి పరశురాం మాట్లాడారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 342 ప్రకారం ఉచితంగా విద్యుత్ అందించకుండా, అందుకు విరుద్ధంగా బలవంతంగా బిల్లులు వసూలు చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కేవీపీఎస్ నాయకులు జగన్, లక్ష్మీదేవి, బాలరాజు, ప్రసాద్, కురమయ్య పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



చేపపిల్లలను చెరువులో వదులుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కోయిల్‌కొండ: గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ భవనాలకు శంకు స్థాపనలు చేశారు. అనంతరం చెరువుల్లో చేపపిల్లలను విడుదల చేశారు. నూతన బస్టాండ్‌లకు శంకుస్థాపన, క్రీడా ప్రాంగణాలను ప్రారంభం, స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్టర్ల పంపిణీ, ప్రకృతి వనం ప్రారంభం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కృష్ణయ్యయాదవ్, సర్పంచ్‌లు కృష్ణయ్య, కరుణాకర్‌రెడ్డి, కల్పన, నాయకులు బచ్చిరెడ్డి, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాలకు పూజలు



అడ్డాకుల: సుంకరామయ్యపల్లి చౌట చెరువు వద్ద శనివారం బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణా జలాలకు పూజలు చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాల్వ ద్వారా ఖిల్లాఘనపురం మీదుగా సాగునీళ్ల రావడంతో ప్రస్తుతం చెరువు అలుగు పారుతోంది. దీంతో ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి తదితరులు జలాలపై పూలు చల్లి పూజలు చేశారు. సర్పంచ్ మల్లిక, ఆలయ చైర్మన్ రమేష్‌గౌడ్, చల్మారెడ్డి, నరేందర్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా జ్యోత్స్న



జ్యోత్స్న

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ)గా హెచ్.జ్యోత్స్న బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇంత వరకు హుజూరాబాద్ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టీపీఓ)గా పనిచేశారు. తాజాగా పదోన్నతి పొంది బదిలీపై మహబూబ్‌నగర్‌కు వచ్చారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

అడ్డాకుల: మండలంలోని రాచాల మాజీ సర్పంచ్ ఆనందం మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని శనివారం జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి పరామర్శించారు. ఆనందం మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా పొన్నకల్‌లో మృతి చెందిన పెద్ద మన్నెంకొండ మృతదేహం వద్ద నివాళులర్పించిన జెడ్పీటీసీ రూ.10వేల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. పార్టీ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

ఆడపడుచులకు పండుగ కానుక



కోయిల్‌సాగర్ చీరలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

మహమ్మదాబాద్: పేదింటి ఆడపడుచులకు సీఎం కేసీఆర్ దసరా కానుక ఇచ్చారని గాధిర్యాల్ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. శనివారం గ్రామంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఎంపీటీసీ కోట్ల రాములమ్మ, ఉపసర్పంచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: కోయిల్‌సాగర్ గ్రామంలో శనివారం బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. సర్పంచ్ లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ విశ్వనాథ్, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



గాధిర్యాల్‌లో బతుకమ్మ చీరలపంపిణీ

భూత్పూర్: పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద శనివారం రాత్రి బతుకమ్మ చీరలను మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా తీరొక్కపూలతో బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన చేపట్టారు. బతుకమ్మ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారుల కోలాటాలు, నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుకన్య, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, కమిషనర్ నజీబ్, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె



కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న కిల్లెగోపాల్

జడ్చర్ల టౌన్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆదివారం నుంచి నిరవధిక సమ్మె తప్పదని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్ స్పష్టం చేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన సమ్మె సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అన్ని మున్సిపల్ యూనియన్ల ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేసిన తరువాత ప్రభుత్వానికి, పురపాలక మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరి, మున్సిపల్ డైరెక్టర్‌లకు 14రోజుల ముందుగానే సమ్మెనోటీసు ఇచ్చామన్నారు. అయినప్పటికి సమస్యలు పరిష్కరించకుండా ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాకముందు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన మాట పూర్తిగా తప్పారన్నారు. కార్మికులు సమ్మెలోకి వెళ్తున్నారంటే ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయటమే కారణమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, కార్మికులు, సీఐటీయూ నాయకులు కృష్ణ, మహేష్, అంజమ్మ, కేశవులు, యాదయ్య, శంకర్, కరీం, చంద్రమౌళి, రమేష్, యాదమ్మ, అలివేలు, లక్ష్మమ్మలు పాల్గొన్నారు.